మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 169
పేజీలు : 3
బుధవారం 14 జనవరి, 2026
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## మా ఇల్లు ఆశ్రమంలో ఎన్ఐఏ అధికారుల సోదాలు

**టీ మీడియా, జనవరి13,జనగామ:**

మాజీ మావోయిస్టు నేత గాదె ఇన్నయ్యను నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. జనగామ జిల్లా జాఫర్ ఘడ్ లోని మా ఇల్లు ఆశ్రమంలో ఎన్ఐఏ అధికారులు మరోసారి సోదాలు నిర్వహించారు. ఇప్పటికే అదుపులోకి తీసుకున్న గాదే ఇన్నయ్య ఆశ్రమాన్ని మరోసారి తనిఖీ చేశారు .గాదే ఇన్నయ్య స్వగ్రామమైన సాగరంలో తనిఖీలు కొనసాగుతున్నాయి. ఏకకాలంలో ఆయన మా ఇల్లు ఆశ్రమం తో పాటు స్వగ్రామంలో నీ ఇంటిని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ఆశ్రమంలోకి ఇన్నయ్య ఇంటి పరిసర ప్రాంతాలలోకి ఎవరిని అనుమతించని అధికారులు.. లక్ష రూపాయల నగదును కొన్ని పేపర్లను సీజ్ చేసినట్లు సమాచారం.. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# హద్దు మీరితే రౌడీ షీట్ గ్యారెంటీ

## బీకేర్ ఫుల్ అంటున్న పోలీసులు నేర నియంత్రణకు కఠిన చర్యలు


**టీ మీడియా, జనవరి 13, హైదరాబాద్ బ్యూరో :**

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ నేరాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు చేపడుతోంది. ముఖ్యంగా ఘర్షణలు, దాడులకు దిగేవారిపై తెరిచే సస్పెక్ట్, హిస్టరీషీట్లు అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే గత ఏడాది (2025)లో భారీగా పెరగడమే ఇందుకు నిదర్శనం.



**5,348 మందిపై హిస్టరీషీట్లు**

చీటికీమాటికీ దాడులకు దిగడం ఇప్పుడు మామూలు అయిపోయింది. వెబ్‌సిరీస్, సినిమాల ప్రభావంతో ముఖ్యంగా యువత ప్రతి చిన్నదానికీ ఘర్షణకు దిగుతున్నారని నిపుణులు అంటున్నారు. విద్యార్థులు ముఠాలుగా ఏర్పడి కొట్టుకోవడం, ర్యాగింగ్ పేరుతో సహచరుడ్ని బంధించి హింసించడం మామూలు అయిపోయిది. ఇక అడ్డగోలుగా వాహనాలు నడుపుతున్న వారిని అదేమిటని అడిగినా, ఇంటి ముందు పార్కు చేసిన కారు తీయాలని అడిగినా పిడిగుద్దులతో జవాబు ఇవ్వడం సాధారణ అంశంగా మారింది. ఇది ఒక్కోసారి ప్రాణాంతకంగా కూడా మారుతోంది. ఒక్కసారి ఇలాంటి గొడవలకు దిగిన తరువాత పోలీసుల నుంచి ఎలాంటి చర్యలు సైతం లేకపోతే నిందితుల్లో ధైర్యం వస్తోంది. క్రమంగా బెదిరింపులు, ఆ తరువాత దాడులకు దిగడానికి సిద్ధం అవుతున్నారు. ఈ కాలక్రమంలో వీరే కరడుగట్టిన నేరగాళ్లుగా తయారవుతున్నారు. కిరాయికి హత్యలు చేసేవరకూ వెళ్తున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ దాడులు, ఘర్షణలకు దిగుతున్న వారిపై ఉక్కుపాదం మోపుతోంది. 2025 సంవత్సరంలో 4,359 మందిపై సస్పెక్ట్ షీట్లు, 5,348 మందిపై హిస్టరీ షీట్లు తెరిచింది.




**హిస్టరీషీట్ తెరిస్తే ఏమవుతుందంటే**

నేరాలకు పాల్పడుతున్నట్లు తేలితే తొలుత సస్పెక్ట్ షీట్ తెరుస్తారు. అప్పటి నుంచి ఎక్కడ నేరం జరిగినా సస్పెక్ట్ షీట్లో పేర్లు ఉన్నవారిని విచారిస్తారు. వారిపై పోలీసుల నిఘా కొనసాగుతుంటుంది. అయినా మార్పు రాకపోతే హిస్టరీ షీట్ తెరుస్తారు. దీన్నే రౌడీషీట్ అంటారు. ఒక్కసారి రౌడీషీట్ తెరిచిన తర్వాత క్రమం తప్పకుండా స్థానిక పోలీస్‌స్టేషన్లో హాజరుకావాల్సి ఉంటుంది. ఏదైనా శాంతిభద్రతల సమస్య తలెత్తినప్పుడు హిస్టరీ షీట్ ఉన్నవారందర్నీ ముందస్తు అరెస్టులు చేస్తుంటారు. వీరిపై అనేక ఆంక్షలు పెడతారు. అలానే కొన్ని ప్రాంతాల్లో రాజకీయ స్పర్థలు, భూవివాదాలు, ఆర్థికపరమైన లావాదేవీల కారణంగా ముఠాలుగా ఏర్పడి ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం కూడా పెరిగిపోయింది. ఇటువంటప్పుడు ముఠాలో ఉన్న వారందరిపై గ్యాంగ్‌ఫైల్స్ తెరుస్తున్నారు.





## తగ్గని సంక్రాంతి ఎఫెక్ట్

### జాతీయ రహదారిపై వాహనాల రద్దీ

**టీ మీడియా ,జనవరి 13 ,హైదరాబాద్ :**

తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ప్రముఖంగా జరురుకునే సంక్రాంతి పండగ వేళ హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి గత మూడు, నాలుగు రోజులుగా రద్దీ వాతావరణం నెలకొంది. దీంతో టోల్ ప్లాజాల వద్ద వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. జాతీయ రహదారిపై ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. రహదారిపై ట్రాఫిక్ జాం కాకుండా ఉండేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే వాతావరణం సోమవారం వరకు ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు.

**నెమ్మదిగా కదులుతున్న వాహనాలు**

సంక్రాంతి పండగకు సొంతూళ్లకు వెళ్తున్నవారితో హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ పెరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లా పంతంగి, కొర్లపహాడ్ టోల్ ప్లాజాల వద్ద వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. పంతంగి టోల్ ప్లాజా వద్ద మొత్తం 16 టోల్ బూత్‌లకు గాను, విజయవాడ వైపు ప్రయాణించే వాహనాల కోసం 11 టోల్ బూత్‌లను తెరిచి వాహనాలను పంపిస్తున్నారు. కొర్లపహాడ్ టోల్ ప్లాజా వద్ద ఆరు బూత్?లను తెరిచి విజయవాడ వైపు వాహనాలను పంపిస్తున్నారు. వాహనాల రద్దీకి అనుగుణంగా టోల్ బూత్?లను ఆపరేటింగ్ చేస్తున్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వాహనాల రద్దీని పోలీసులు క్రమబద్ధీకరిస్తున్నారు.

**భారీగా నిలిచిపోయిన వాహనాలు** : హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అబ్దుల్లాపూర్?మెట్ ఇనాంగూడ వద్ద కట్టెల లోడ్‌తో వెళ్తున్న లారీ బోల్తా పడింది. ఈ క్రమలో లారీ లోని కట్టెలు రోడ్డుపై అడ్డంగా పడటంతో దాదాపు 6 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఇమామ్ గూడ నుంచి ఔటర్ రింగ్ రోడ్ వరకు భారీగా వాహనాలు నిలిచిపోయాయి. వెంటనే స్పందించిన పోలీసులు రోడ్డుపై బోల్తా పడిన లారీ, కర్రలను తొలగించారు. హైదరాబాద్- విజయవాడ హైవేపై ట్రాఫిక్ క్లియర్ చేశారు. విజయవాడ వైపు సాఫీగా ప్రయాణాలు సాగుతున్నాయి.

**విధినిర్వహణలో కానిస్టేబుల్ మృతి** : విధుల్లో ఉన్న ఓ కానిస్టేబుల్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం వద్ద చోటు చేసుకుంది. సీఐ మన్మథ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ కోల నరేశ్ (40) మంగళవారం తెల్లవారుజామున జాతీయ రహదారిపై పెట్రోలింగ్ చేస్తున్నారు. విజయవాడ మార్గంలో జాతీయ రహదారి పక్కన ప్రమాదకరంగా నిలిపి ఉంచిన వాహనాలను తీయించేందుకు జాతీయ రహదారి దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నరేశ్ అక్కడికక్కడే మృతి చెందారు. కోల నరేశ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## గ్రామ పంచాయతీలకు శుభవార్త

**టి మీడియా,జనవరి 13,హైదరాబాద్ బ్యూరో:**




సంక్రాంతి పండుగ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు శుభవార్త చెప్పింది. గ్రామ పంచాయతీలకు రూ.277 కోట్ల నిధులను విడుదల చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. ఈ సందర్భంగా సర్పంచ్, వార్డు మెంబర్‌లకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు..

## కించపరిచేలా ఆరోపణలు..

- సజ్జనార్ నేతృత్వంలో సిట్
- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

**టి మీడియా,జనవరి 13,హైదరాబాద్ బ్యూరో:**



మహిళా ఐఏఎస్ ఆఫీసర్‌ను కించపరిచేలా వార్తలు ప్రసారం చేసిన ఘటనపై తెలంగాణ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో 8 మందితో సిట్ ఏర్పాటు చేశారు డీజీపీ శివధర్ రెడ్డి. మహిళా ఏఐఎస్‌పై ఆరోపణలు చేసిన విషయంలో పలు మీడియా సంస్థలు, యూట్యూబ్ ఛానెళ్లపై కేసు నమోదైంది. అంతేకాకుండా రేవంత్ రెడ్డి ఫొటోలు అసభ్యకరంగా పోస్టు చేసిన వ్యవహారంలో కూడా మరో కేసు నమోదైంది. వీటిని విచారించేందుకు తాజాగా సిట్ ఏర్పాటైంది.

# కుక్క కాటుకు పరిహారం

- రాష్ట్రాలకు సుప్రీంకోర్టు హెచ్చరిక

**టీ మీడియా ,జనవరి 13 , ఢిల్లీ బ్యూరో :**

జాతీయ స్థాయిలో వివాదాస్పదంగా మారిన వీధి కుక్కల అంశంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇకపై కుక్కల దాడిలో గాయపడిన లేదా మరణించిన వారి కుటుంబాలకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే భారీ పరిహారం చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. వీధి కుక్కల నియంత్రణలో నిర్లక్ష్యం వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరికలు జారీ చేసింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్వీ అంజారియాతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్?ను విచారించింది. గత ఐదేళ్లుగా వీధి కుక్కల నియంత్రణకు సంబంధించి ఉన్న నిబంధనలను రాష్ట్రాలు సరిగా అమలు చేయకపోవడం వల్లే ఈ దుస్థితి తలెత్తినట్లు అభిప్రాయపడింది.కుక్క కరిచిన ప్రభావం బాధిత వ్యక్తిపై జీవితకాలం ఉంటుందని న్యాయస్థానం తెలిపింది. అదే విధంగా వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న వారిపైనా కోర్టు అసహనం వ్యక్తం చేసింది. వీధి శునకాలపై ప్రేమ ఉంటే వాటిని ఇంటికి తీసుకెళ్లి పెంచుకోమని సూచించింది. రోజురోజుకు పెరుగుతున్న వీధి కుక్కల సమస్య భావోద్వేగభరిత అంశమని తెలిపింది. కుక్కలు వీధుల్లో తిరుగుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే సహించబోమని స్పష్టం చేసింది.

**అభిప్రాయాలు వినలేకపోతున్నాం**

మరోవైపు, వ్యవస్థీకృత ప్రాంతాలు, రోడ్లపై సంచరించే జంతువులను తొలగించాలన్న కోర్టు ఉత్తర్వును సవరించాలని కోరుతూ దాఖలైన అనేక పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది. గుజరాత్‌కు చెందిన ఒక న్యాయవాదిని పార్కులో కుక్క కరిచిందని, దాన్ని పట్టుకోవడానికి అధికారులు వెళ్లినప్పుడు జంతు ప్రేమికులు వారిపై దాడి చేశారని న్యాయస్థానం పేర్కొంది. నాలుగు రోజులుగా ఈ విషయంపై వాదనలు వింటున్నామని పేర్కొంది. అయితే, కార్యకర్తలు, ఎన్జీఓలు తమను ముందుకు సాగనివ్వడం లేదని, దీంతో కేంద్ర, రాష్ట్రాల అభిప్రాయాలను వినలేకపోతున్నామని న్యాయస్థానం విచారం వ్యక్తం చేసింది.న్యాయవాదులందరికీ మా అభ్యర్థన ఏమిటంటే, కేంద్ర, రాష్ట్ర అధికారులపై ఉత్తర్వులు జారీ చేయనివ్వండి. ఈ సమస్య గురించి చర్చించడానికి రాష్ట్రాలు, కేంద్రంతో మేము చర్చించాలి. ఎందుకంటే సమస్య వెయ్యి రెట్లు పెరిగింది. కాబట్టి తదుపరి కార్యచరణ కోసం ముందుకు సాగనివ్వండి" అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.



**ప్రతి కుక్కను తరలించాలని మేం చెప్పలేదు!**

అంతకుముందు, వీధిలో ఉన్న ప్రతి కుక్కను తరలించాలని తాము చెప్పలేదని గతంలో ఇచ్చిన ఆదేశాలపై అత్యున్నత న్యాయస్థానం స్పందించింది. కేవలం సంస్థలు, కార్యాలయాల నుంచి మాత్రమే వాటిని తరలించమన్నామని పేర్కొంది. అదేవిధంగా జంతువుల జనన నియంత్రణకు సంబంధించిన నిబంధనలపై ప్రధానంగా దృష్టి పెట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. వీధి కుక్కల దాడుల వల్ల రేబిస్? మరణాల సంఖ్య క్రమంగా పెరుగుతోందని, వాటికి స్టెరిలైజేషన్ చేయాలని కోర్టు గతేడాది నవంబర్?లో ఆదేశాలు జారీ చేసింది. స్కూళ్లు, పార్కులు, హాస్పిటల్స్?, రైల్వేస్టేషన్?లు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో సంచరిస్తున్న శునకాలను వ్యాక్సిన్లు వేసి, ప్రత్యేక షెల్టర్లకు తరలించాలని సూచించింది. అదే విధంగా అవి లోపలికి వెళ్లకుండా కంచెలు వేయాలని పేర్కొంది. ఈ ప్రాంగణంలో కుక్కలు లేవని నిర్ధరించేందుకు క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని ఆదేశించింది. ఏ కారణమైనా వాటిని పట్టుకున్న చోటే వదిలివేయవద్దని పేర్కొంది.జాతీయ రహదారులపై తిరుగుతున్న పశువులను సైతం షెల్టర్లుకు తరలించాలని ఇదివరకే పేర్కొంది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, జాతీయ రహదారుల శాఖ, స్థానిక సంస్థలు హైవే గస్తీ బృందాలకు ఆదేశించింది. రోజురోజుకు పెరుగుతున్న కుక్కకాటు కేసులను నియంత్రించడం, ప్రజల భద్రత, ఆరోగ్యం తమకు అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేసింది.

## ఎస్సీ, ఎస్టీలకు 15 శాతం బీసీలకు 34 శాతానికిపైగా

- మున్సిపాలిటీ రిజర్వేషన్లు ఇలా!

**టీ మీడియా ,జనవరి 13 ,హైదరాబాద్ :**



రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బీసీ రిజర్వేషన్లను ఖరారు చేస్తూ డెడికేటెడ్? కమిషన్? ప్రభుత్వానికి జనవరి 12న నివేదిక సమర్పించింది. మున్సిపాలిటీల వారీగా వార్డులు, ఛైర్?పర్సన్? స్థానాలకు బీసీ రిజర్వేషన్లను తెలిపింది. మొత్తం 50 శాతం రిజర్వేషన్లలో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు తీసివేయగా మిగిలినవి బీసీలకు కేటాయించింది. గ్రామాలతో పోల్చితే పట్టణాల్లో ఎస్సీ, ఎస్టీ జనాభా చాలా తక్కువగా ఉంటుంది.ఈ నేపథ్యంలో ఆ రెండింటికి కలిపి దాదాపు 15 శాతానికి పైగా రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు సమాచారం. బీసీలకు 34 శాతానికిపైగా రిజర్వేషన్లు కల్పించాలని డెడికేటెడ్ కమిషన్ పేర్కొన్నట్లు తెలిసింది. కమిషన్ నివేదిక ఆధారంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల వారీగా రిజర్వేషన్లను మరో రెండు రోజుల్లో ఖరారు చేసే అవకాశం ఉంది. అనంతరం తుది నివేదికను రాష్ట్ర ఎన్నికల సంఘానికి పురపాలక శాఖ అందజేయనుంది.

**తుది జాబితాలు ప్రచురించిన ఎన్నికల సంఘం**

ఎన్నికలు జరగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో వార్డుల వారీగా ఓటర్ల తుది జాబితాలను ఎన్నికల సంఘం ప్రచురించింది. ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 52,42,993 మంది ఓటర్లు ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. అందులో 25,62,358 మంది పురుషులు, 26,80,005 మంది మహిళలు, 630 మంది ఇతర ఓటర్లు న్నట్లు వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 32 జిల్లాల్లోని ఆరు కార్పొరేషన్లు, 366 డివిజన్లు, 117 మున్సిపాలిటీలు, 2,630 వార్డుల్లో ఓటర్ల జాబితా ఇటీవల సవరణ ప్రక్రియ పూర్తయింది. నేడు పోలింగ్ కేంద్రాల ముసాయిదా వివరాలు ప్రచురించనున్నారు. 16వ తేదీన పోలింగ్ కేంద్రాల తుది జాబితాతో పాటు ఫొటోలతో కూడిన ఓటర్ల జాబితాను సైతం ప్రచురించనున్నారు. ఎన్నికల

మిగతా 3లో..

# నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాలు

- పాల్గొన్న సీఎం చంద్రబాబు కుటుంబం

**టీ మీడియా ,జనవరి 13 , అమరావతి :**

ఏపీ సీఎం చంద్రబాబు స్వగ్రామం నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సంబరాల్లో సీఎం చంద్రబాబుతో పాటు ఆయన సతీమణి నారా భువనేశ్వరి, మంత్రి లోకేశ్, నారా బ్రాహ్మణి, దేవాంశ్, బాలకృష్ణ సతీమణి వసుంధర, తేజస్విని, శ్రీభరత్‌తో పాటు ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలను భువనేశ్వరి, బ్రాహ్మణి పరిశీలించారు. ముగ్గులు బాగా వేశారంటూ మహిళలను ప్రశంసించారు. గ్రామంలో నిర్వహించిన సంప్రదాయ క్రీడా పోటీలను తిలకిస్తూ ఉల్లాసంగా గడిపారు. సంక్రాంతి వేళ మూడు రోజుల పాటు నారావారిపల్లెలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఉండనున్నారు. సంబరాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ క్రీడా పోటీల్లో దేవాంశ్ పాల్గొన్నాడు. ఆయా పోటీలను సీఎం, కుటుంబసభ్యులు తిలకించారు. అనంతరం విజేతలకు చంద్రబాబు, భువనేశ్వరి బహుమతులు అందజేశారు. అంతకుముందు ప్రజల నుంచి వినతిపత్రాలను సీఎం స్వీకరించారు.



**చిన్నారులతో కలిసి పోటీల్లో పాల్గొన్న సీఎం మనవడు దేవాంశ్**

చిన్నారులకు పరుగు పందెం పోటీలు నిర్వహించారు. పిల్లలు ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం మ్యూజికల్ ఛైర్ పోటీలు నిర్వహించారు. పిల్లలు ఈ పోటీల్లో పాల్గొని సందడి చేశారు. దేవాంశ్? కూడా ఈపోటీల్లో పాల్గొనగా సీఎం చంద్రబాబు, ఇతర కుటుంబ సభ్యులు చిన్నారులను ఉత్సాహపరిచారు.

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

మూడు రోజుల పాటు నారావారిపల్లె పర్యటనలో భాగంగా స్వర్ణనారావారిపల్లె కార్యక్రమానికి సీఎం శ్రీకారం చుట్టనున్నారు. తిరుపతి, చంద్రగిరి సమీపంలో రూ.126 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపనలు

మిగతా 3లో..

# జాతీయ రహదారులపై ధరల దోపిడీ

- సహనాన్ని పరీక్షిస్తున్న డబ్బా కొట్లు



**టీ మీడియా ,జనవరి 13 ,హైదరాబాద్ :**

జాతీయ రహదారులపై ప్రయాణం చేసే వాహనదారులు నిత్యం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ఒకటి రహదారి పక్కన ఉన్న డబ్బా కొట్లలో అమలు అవుతున్న అధిక ధరలు. దాహం వేసి మంచినీళ్లు కొనాలంటే ఎమ్మార్పీకి మించి చెల్లించాల్సి రావడం, పిల్లలు అడిగారని బిస్కెట్లు, చాక్లెట్లు తీసుకుంటే వాటిపైనా అదనంగా డబ్బులు వసూలు చేయడం ప్రస్తుతం సాధారణం అయిపోయింది. ఇది ఒక్క వ్యక్తి ఎదుర్కొంటున్న సమస్య కాదు. విజయవాడ--హైదరాబాద్, సూర్యాపేట--ఖమ్మం వంటి ప్రధాన జాతీయ రహదారుల వెంబడి ప్రయాణించే ప్రతి ఒక్కరికీ ఈ అనుభవం తప్పడం లేదు.

### ధరలు ఇలానే ఉంటాయంటూ దబాయింపు

సాధారణంగా ఏ వస్తువు అయినా గరిష్ఠ చిల్లర ధర (ఎమ్మార్పీ)కే విక్రయించాలి అన్నది చట్టం. కానీ జాతీయ రహదారి పక్కన హెూటళ్ల సమీపంలో ఉన్న డబ్బా కొట్లలో ఈ నిబంధనలను పట్టించుకోవడం లేదు. ఒక నీళ్ల సీసా ఎమ్మార్పీ రూ.20 ఉంటే అక్కడ రూ.25 తీసుకుంటున్నారు. రూ.10 విలువైన బిస్కెట్లను రూ.15కు అమ్ముతున్నారు. టీ రూ.10 అని బోర్డు ఉన్నా, తాగిన తర్వాత రూ.15 చెల్లించాల్సి వస్తోంది. అంటే ఏది కొనుగోలు చేసినా కనీసం రూ.5 అదనంగా చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇందులో మరో ఆశ్చర్యకర విషయం ఏమిటంటే, రూ.10 కన్నా తక్కువ విలువైన వస్తువులను చాలా చోట్ల విక్రయించడమే మానేశారు. "ఇది జాతీయ రహదారి, ఇక్కడ ధరలు ఇలానే ఉంటాయి" అంటూ ప్రశ్నించే వారిని దబాయించడం కొంతమంది డబ్బా కొట్టు నిర్వాహకుల నడవడిగా మారింది. ప్రయాణంలో ఉన్నవారు ఎక్కువగా తొందరలో ఉండటంతో వాదించలేక అధిక ధరలు చెల్లించి వెళ్లిపోతున్నారు. కోదాడకు చెందిన రాము కుటుంబంతో హైదరాబాద్ వెళ్తున్న సమయంలో ఎదురైన సంఘటన ఇది. సూర్యాపేట వద్ద ఆగి మంచినీళ్లు, బిస్కెట్లు కొనగా ఎమ్మార్పీ ప్రకారం రూ.65 ఉండాల్సిన బిల్లు రూ.75 అయింది. అదనంగా ఎందుకు వసూలు చేస్తున్నారని అడిగితే "ఇదంతే" అన్న సమాధానం రావడం వాహనదారుల ఆవేదనను తెలియజేస్తుంది. ఇలాంటి అనుభవాలు ప్రతిరోజూ వేల మందికి ఎదురవుతున్నాయి. డబ్బా కొట్టు నిర్వాహకులు చెప్పే వాదన మరోవైపు ఉంది. రహదారి పక్కన పేరున్న హెూటళ్ల దగ్గర స్థలం తీసుకోవాలంటే నెలకు రూ.10 వేల వరకు కిరాయి ఇవ్వాల్సి వస్తోందని, కొన్నిచోట్ల అమ్మకాలపై 15 శాతం వరకు హెూటల్ యాజమాన్యానికి ఇవ్వాల్సి వస్తోందని వారు అంటున్నారు. ఈ భారాన్ని భరించడానికి తాము ఎమ్మార్పీకి మించి వసూలు చేయాల్సి వస్తోందని వారు అంటున్నారు. కానీ ఈ వాదన ఎంతవరకు సమంజసం అన్నది ప్రశ్నార్థకమే. చట్టపరంగా ఎమ్మార్పీకి మించి వసూలు చేయడం నేరం.

### అధికారుల పనితీరుపై విమర్శలు

ఇక్కడ సంబంధిత శాఖల పాత్రపై కూడా విమర్శలు వస్తున్నాయి. వినియోగదారుల హక్కులను కాపాడాల్సిన అధికారులు ఈ వ్యవహారాన్ని 'మామూలు విషయం'గా చూసి వదిలేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. రహదారులపై ఉన్న ఈ దోపిడీని అడ్డుకోవడానికి రెగ్యులర్ తనిఖీలు, జరిమానాలు, లైసెన్సుల రద్దు వంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

### ప్రజలపై ఆర్థిక భారం

వాహనదారుల పక్షాన చూస్తే, ఒక రోజు ప్రయాణంలో చిన్న చిన్న కొనుగోళ్లకే అదనంగా రూ.20 నుంచి రూ.50 వరకు ఖర్చు అవుతోందని అంటున్నారు. వేల మంది ఇలా చెల్లిస్తే రోజుకు రూ.లక్షల మేర అక్రమ వసూలు జరుగుతోందని, ఇది ప్రజలపై ఆర్థిక భారం మాత్రమే కాదు, వినియోగదారుల హక్కుల ఉల్లంఘన కూడా అని అంటున్నారు. జాతీయ రహదారులపై ఎమ్మార్పీకి మించి వసూలు చేసే డబ్బా కొట్లపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వాహనదారులు కోరుతున్నారు. అధికారులు స్పందించి ధరల నియంత్రణ చేయకపోతే, ఈ దోపిడీ మరింత విస్తరించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## సంక్రాంతి వేళ 'చైనా మాంజా'పై ఉక్కుపాదం

**టీ మీడియా, జనవరి 13,మేడ్చల్:**

సంక్రాంతి పండుగ వేళ పతంగుల సందడి మొదలైన వేళ, ప్రాణాంతకమైన 'చైనా మాంజా'పై పోలీసులు నిఘా ముమ్మరం చేశారు. ప్రభుత్వ నిషేధాజ్ఞలు అమలులో ఉన్నప్పటికీ, గుట్టుచప్పుడు కాకుండా వీటిని విక్రయిస్తున్న వారిపై సైబరాబాద్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ?జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ మల్లేష్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా? జనవరి 8 నుంచి 12 వరకు నిర్వహించిన దాడుల్లో సుమారు 15 వేల రూపాయల విలువైన 15 మాంజా బాబిన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ?నిషేధిత దారాన్ని విక్రయిస్తున్నట్లు గుర్తించి నలుగురిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ఎందుకీ నిషేధం సిఐ మల్లేష్ వివరణ?చైనా మాంజా (నైలాన్ లేదా సింథటిక్ దారం) ప్రాణ సంకటంగా మారిందని సిఐ మల్లేష్ హెచ్చరించారు. "సాధారణ పత్తి దారంతో పోలిస్తే, ఈ నైలాన్ దారానికి గాజు ముక్కలు, లోహపు పొడిని పూతగా పూస్తారు. ఇది అత్యంత పదునుగా ఉండి మనుషుల గొంతులు కోయడమే కాకుండా, పక్షులు, జంతువుల మరణానికి కారణమవుతోంది. పర్యావరణానికి కూడా ఇది తీవ్ర నష్టం కలిగిస్తోందన్నారు. తల్లిదండ్రులకు పోలీసుల విజ్ఞప్తి? పండుగ పూట విషాదాలు చోటు చేసుకోకుండా ఉండాలంటే తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని పోలీసులు కోరారు. పిల్లలకు ప్రమాదకరమైన సింథటిక్ దారాలకు బదులు, సంప్రదాయ నూలు దారాలనే కొనివ్వాలని సూచించారు. ?మీ పరిసరాల్లో ఎవరైనా నిషేధిత చైనా మాంజా విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే ?డయల్ 100 సమాచారం అందించాలని సీఐ కోరారు.

## యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



**టీ మీడియా ,జనవరి 13, మంథని :**

తెలంగాణ రాష్ట్ర ఐటీ, వాణిజ్యం ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీ దుద్దిళ్ల శ్రీను బాబు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి మంథని డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్ గారి ఆదేశాల మేరకు ముత్తారం మంథని మండలం ముత్తారం గ్రామంలో ముత్తారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్, గ్రామ కమిటీ ఎన్నిక ఇంచార్జి బియ్యని శివ కుమార్ఆధ్వర్యంలో ముత్తారం యూత్ కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అనుము ప్రశాంత్ముత్తారం మండల కో- ఆర్డినేటర్ కాంగ్రెస్ పార్టీముత్తారం యూత్ కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ అధ్యక్షులు ఆకుల రాముఉపాధ్యక్షులు గుడి రాకేష్ కుక్కల లక్ష్మణ్ ప్రధానకార్యదర్శి తంగేళ్ల దేవేందర్ మేడి శ్రీధర్ కోశాధికారితమ్మిశెట్టి నవీన్అధికార ప్రతినిధి మేదరి నవీన్ ప్రచార కమిటీ కన్వీనర్ గుడికందుల కుమార్ కార్యవర్గ సభ్యులుగా గుడి కందుల రాకేష్ కలవేన వెంకటేష్ మధురకవి వంశీ పరుపాటి దేవేందర్ రెడ్డి పెయ్యల సాయికిరణ్ గుడి రంజిత్ కుక్కల శ్రీకాంత్ గుడి రమేష్ తేనుకుంట్ల రాకేశు మంతిని సుధాకర్ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీని భలోపేతం చేయడానికి ఉత్సహంగా పనిచెయ్యాలని, రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో సైనికుడిలా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చెయ్యాలని అన్నారు. అనంతరం నూతన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముత్తారం మండల కో- ఆర్డినేటర్ అనుము ప్రశాంత్ ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు అనుము సమ్మయ్య ,మాజీ సర్పంచ్ తూటి రజిత రఫీ, నాయకులు నూనెటి కృష్ణ కుక్కల చంద్రమౌళి బాలసాని రాజకుమార్ అలుగం సంపత్ యూత్ నాయకుల కారకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారం



**టీ మీడియా, జనవరి 13,చిన్నంబావి:**

కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలో రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బిజెపి పార్టీ కొల్లాపూర్ 5 వ వార్డు ఇన్చార్జిగా కురువ చిన్న మల్లయ్య ఆధ్వర్యంలో బిజెపి పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు బిజెపి నాయకులు ఇంటింటా ప్రచారంలో ప్రజలతో నేరుగా మాట్లాడి మున్సిపల్ అభివృద్ధి మౌలిక వసతులు, పారిశుధ్యం, నీటి సరఫరా, వంటి అంశాలపై మాట్లాడి బిజెపి అభివృద్ధి ప్రణాళికలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి విశేష స్పందన లభించిందనీ ఈ సందర్భంగా కురువ చిన్న మల్లయ్య తెలిపారు. కొల్లాపూర్ లో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో ఐదో వార్డు లో దాదాపు 90 శాతం మంది ప్రజలు ఈసారి బిజెపికి ఒకసారి అవకాశం ఇవ్వాలని భరోసా ఇచ్చారు. గతంలో బాలలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని అభివృద్ధి కావాలంటే బిజెపి పాలన అవసరం ఉందని ప్రజల్లో బలంగా కనిపిస్తుందనీ ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కొల్లాపూర్ పట్టణంలో బిజెపి కౌన్సిలర్ కౌన్సిలర్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం నరేష్ ఆచారి, రమేష్ వనపర్తి జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు, మేకల చిన్నయ్య యాదవ్, చిన్నంబావి మండల బిజెపి జనరల్ సెక్ రెటరీ నంది సత్యారెడ్డి, డి మహేష్, జి లోకేష్, పవన్, చింటూ, పి మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## పట్టణ అభివృధి బీజేపీతోనే సాధ్యం

**టీమిడియా ,జనవరి 13, ఆత్మకూర్:**

భారతీయ జనతా పార్టీ అమరచింత టౌన్ శాఖ ఆధ్వర్యంలో నేడు ఎన్నికల ఫైనల్ ఓటర్ లిస్ట్ లను పట్టణ బీజేపీ అధ్యక్షురాలు మంగ లావణ్య అంజన్ ,జనరల్ సెక్రటరీ వినోద్ ఉపాధ్యక్షులు భీమ్సేను, ఒగ్గు వెంకటేష్, కోశాది కారి సంభారీ సత్యనారాయణ, టౌన్ భూత్ ఎలక్షన్ కన్వీనర్ వేద విష్ణు కలిసి భూత్ అధ్యక్ష కార్యదర్శులకు కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా భూత్ అధ్యక్ష కార్యదర్శులు అమరచింత మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో ప్రతి భూత్ లో ఉండే ఓటర్ కి బిజెపి పార్టీ చేస్తున్నా గ్రామీణ, పట్టణీకరణ అభివృధి నీ వివరిస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను గడపగడపకు తీసుకువెళ్లాలని కేంద్ర ప్రభుత్వ పథకాలను సంబంధించి ప్రతి ఇంటికి ప్రతి వ్యక్తికి వివరించే కార్యక్రమాలు చేపట్టాలని అలాగే నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజల బడుగు బలహీన వర్గాల కు చేస్తున్న మేలు గురించి వివరిస్తూ సంక్షేమ పథకాలతో పాటు పట్టణ అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యం అని ప్రజలకు తెలియజేయాలని ఓటర్ లిస్ట్ అందజేస్తూ తెలిపారు. ఈ కార్యక్రమంలో భూత్ అధ్యక్షులు క్యామ భరత్, స్వాగత్ నరసింహ, గొల్ల శ్రీను, కుమ్మరి శ్రీను, అర్జున్, తోకలి వెంకటేష్, నామాల నరేష్ ,తిరుమల సత్యనారాయణ,నరసింహ ఒగ్గు రామలింగం, పారుపల్లి గోవర్ధన్, నాగరాజ్, నాగిరెడ్డి, రామకృష్ణ రెడ్డి తిరుమల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ మంత్రి

**టీ మీడియా ,జనవరి 13 ,పెబ్బేరు:**

రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వనపర్తి జిల్లా అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ పెబ్బేరు పట్టణ అధ్యక్షులు వి దిలీప్ కుమార్ రెడ్డి పెబ్బేరు మండల అధ్యక్షులు వనం రాములు యాదవ్ ఆధ్వర్యంలో పెబ్బేర్ మున్సిపల్ పరిధిలోనీ 12 వ వార్డులో ప్రచారం నిర్వహించారు . ఇట్టి కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ పెబ్బేరు పట్టణ మండల నాయకులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు యువకులు పెబ్బేరు మండల గ్రామాల నాయకులు ప్రచారంలో పాల్గొని ఆరు గ్యారెంటీలు ఇచ్చిన అమలు కానీ బాకీ కార్డులు పంచుతూ కారు గుర్తుకు ఓట్లు వేయమని ప్రార్థిస్తూ పెబ్బేరు పట్టణ ఓటర్లకు సంక్రాంతి పండుగ చౌడేశ్వరి దేవి జాతర శుభాకాంక్షలు తెలియజేశారు

## గ్రామంలో గాలిపటాల పోటీలు

**టీ మీడియా, జనవరి 13, టేక్మాల్ ప్రతినిధి:**





మెదక్ జిల్లా మంగళవారం నాడు టేక్మాల్ జిల్లా పరిషత్ మైదానంలో స్వామి వివేకానంద యువజన వారోత్సవాల్లో భాగంగా ఫోటో ఫన్ సంస్థ ఆధ్వర్యంలో యువకులకు పతంగి పోటీలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మ రమేష్ మాట్లాడుతూ యువతరం నిరంతరం తమ వ్యక్తిత్వాన్ని వివేకానంద ఆశయాలకు అనుగుణంగా మలుచుకోవాలని అన్నారు పతంగుల పోటీలను నిర్వహించడం వల్ల యువకులకు పిల్లలకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చిందని టేక్మాల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తిమ్మి గారి సుధాకర్ పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ చైర్మన్ షేక మజహర్ మాట్లాడుతూ యువకులకు ప్రోత్సహించాలని ఉద్దేశంతో పతంగు పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఆకులపల్లి పాపయ్య పట్టణ అధ్యక్షుడు కిషోర్, ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ తలారి అశోక్ బిజెపి నాయకులు ఎల్లుపేట్ రాజు మాజీ ఉపసర్ మంగలి శివయ్య బోయిని అంబేష్. కొత్త అరవింద్ సల్ల అనిల్ ఎండి సజ్జాత్ సోహెల్ రోజ్ సయ్యద్ వసీం రాషద్ హర్షత్ హౌస్ తదితరులు పాల్గొన్నారు. కాగా ప్రథమ ద్వితీయ. తృతీయ బహుమతులను విజేతలకు నగదు రూపంలో ఇచ్చారు.



## వాలీబాల్ టోర్నమెంట్ విజేత

**టీ మీడియా, జనవరి 13,చిన్నంబావి:**

చిన్నంబావి మండల పరిధిలో ఆర్.ఎస్.పీ.ఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా రెండు రోజుల పాటు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం. ఈ టోర్నమెంట్లో మండలానికి చెందిన వాలీబాల్ జట్టు ,లు ఉత్సాహంగా పాల్గొన్నారు. సోమ, మంగళవారం రెండు రోజుల్లో జరిగిన పోటీల్లో ఫైనల్ మ్యాచ్లో వెల్లటూర్, గ్రామం మొదటి విజేతగా నిలిచింది. అమ్మాయి పల్లి, గ్రామ జట్టు రెండవ విజేతగా నిలిచింది. విజేత జట్టు, లకు సంక్రాంతి, పండుగ రోజు అంబేద్కర్ చౌరస్తా వద్ద అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. విజేతగా నిలిచినటువంటి జట్టులకు మొదటి బహుమతి రూ.10,000/-- నగదు, షీల్డ్, రెండో బహుమతిగా రూ.5,000/-- నగదు, షీల్డ్ అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పరిమళ ప్రకాష్, కేతపాగ మధు, బొరెల్లి రవికుమార్, రంజిత్ కుమార్, శంకర్, ఆనంద్, సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గెలుపొందిన వాల్మీకి సర్పంచ్లకు సన్మానం

**టీ మీడియా, జనవరి 13,చిన్నంబావి :**



చిన్నంబావి మండల వాల్మీకి కమిటీ సంఘం అధ్యక్షుడు ఉమేష్ నాయుడు, ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన చెల్లెపాడు సర్పంచ్ కోటకొండ పెద్ద నర్సింహా, కాల్లూరు గ్రామ వార్డ్ మెంబర్ బొల్లారం యాదగిరి, జె వెంకట కృష్ణమ్మ నాయుడు లను వాల్మీకి కమిటీ అధ్యక్షుడు ఉమేష్ నాయుడు, సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వాల్మీకి కమిటీ సభ్యులు గూడెం సుధాకర్ నాయుడు, సోలిపురం రామకృష్ణ నాయుడు, కావలి ఆంజనేయులు, బాలకృష్ణ, జింకల కిరణ్, జింకల రమేష్,తదితరులు పాల్గొన్నారు.



## చివరి నిమిషం వరకు ఉత్కంఠ

- హెూరా హెూరీగా కొనసాగిన పోటీ
- ట్రస్ట్ చైర్మన్ని అభినందించిన ప్రముఖులు

**టీ మీడియా, జనవరి 13,మేడ్చల్:**



సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల క్రీడా ఆవరణలో సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద స్ఫూర్తితో నిర్వహించిన ఓపెన్ టు ఆల్ కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీలు చివరి నిమిషం వరకు ఉత్కంఠభరితంగా కొనసాగి అత్యంత వైభవంగా ముగిశాయి. మూడు రోజుల పాటు సాగిన ఈ పోటీల్లో ప్రతి మ్యాచ్ హెూరా హెూరీగా కొనసాగింది. చివరి క్షణం వరకు ఫలితం తేలని స్థాయిలో ప్రత్యర్థి జట్లు నువ్వా నేనా అన్నట్టుగా పోరాడాయి. సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్రీడా పోటీల్లో పురుషులతో పాటు మహిళలకు కూడా ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాల యువతతో పాటు జిల్లాలు, ఇత రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ హనుమంత్ రెడ్డి ప్రత్యేకంగా వీక్షించారు. గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు జరగడం వల్ల యువతకు మంచి అవకాశాలు లభిస్తున్నాయని ఆయన వెల్లడించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వామి వివేకానంద యువతకు చూపిన మార్గం నేటి తరానికి ఎంతో అవసరమని, క్రీడలతో పాటు సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి సరైన దిశ చూపించవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, స్థానిక యువత, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్రీడా పోటీలు ముగిసిన అనంతరం విజేతలకు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానవక్తగా ప్రముఖులు బ్రహ్మం హాజరై యువతకు తన సందేశాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, జిన్నారం వెంకటేష్ గౌడ్, ఎస్సై లక్ష్మీకాంత్ రెడ్డి,మాజీ జెడ్పిటిసికుమార్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, రాజేష్, వైస్ చైర్మన్ చిమ్ముల నరేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, దేవేందర్ రెడ్డి,కబడ్డీ జిల్లా కన్వీనర్ ముక్తార్ జానీ,వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏ కృష్ణ, రవీందర్ చారి, విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు సద్ది విజయభాస్కర్ రెడ్డి, హుస్సేన్,శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్, వేణు, రాజు, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి,రైతు సంఘం అధ్యక్షులు సదానంద రెడ్డి, వర్తక సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, ట్రస్టు సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి :ఏఎస్ఐ

**టీ మీడియా ,జనవరి 13 ,పెబ్బేరు:**

మంగళవారంపెబ్బేరు రోడ్డుపై వెళ్లే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పెబ్బేరు ఏఎస్ఐ శ్రీనివాసులు అన్నారు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా అరైవ్ ఎలైవ్ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో మంగళవారం రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా జనవరి 13 నుండి 24 వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక అవగాహన కార్యక్రమాలలో భాగంగా పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గుమ్మడం పాతపల్లి యాపర్ల సూగురు రంగాపురం గ్రామంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసులు పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడి వారికి అవగాహన కల్పించారు ఏఎస్ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం అతివేగం మద్యం సేవించి వాహనాలు నడపడం ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడం వంటి కారణాల వల్ల ప్రాణనష్టం జరుగుతోందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రంగాపురం గ్రామ ఉప సర్పంచ్ పెద్దింటి నందీశ్వర్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తనతో పాటు ఇతరుల ప్రాణ భద్రతను కూడా దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీనివాసులు రంగాపురం గ్రామ యువకులతో రోడ్డు భద్రత నియమాలపై ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మోడల రవీందర్ సాగర్ కటికల ఎల్లస్వామి దాది రాముడు మాల సతీష్ పులేందర్ రెడ్డి దేవర్ల బీసుపల్లి బండమీది రాముడు గొల్ల చంద్రుడు కటికల ఆంజనేయులు కార్తీక్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ నరసింహ గ్రామ పోలీస్ అధికారి ప్రదీప్ కుమార్ కరుణాకర్ గౌడ్,మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# జల్లికట్టుకు ట్రాన్స్‌జెండర్ కీర్తన

- ఎద్దులకు ట్రైనింగ్

**టీ మీడియా ,జనవరి 13 , మదురై :**

జల్లికట్టు పోటీలు అనగానే తమిళనాడులోని మదురై జిల్లా గుర్తుకొస్తుంది. ఇవి తమిళ శౌర్యం, సంప్రదాయం, గుర్తింపునకు ప్రతీక. తమిళ సంస్కృతి, వ్యవసాయాన్ని కలిపే వారధి. పొగరుబోతు ఎద్దులను మచ్చిక చేసుకునే జల్లికట్టు పోటీలు శతాబ్దాల కిందటి సంగం కాలం నుంచే జరుగుతున్నాయి. పొంగల్ వేళ వచ్చే గురువారం (జనవరి 15) నుంచి శనివారం (జనవరి 17) వరకు ఆనందోత్సాహాలతో ఈ పోటీలు జరుగుతాయి.మదురైలోని అవనియాపురం, పాలమేడు, అలంగనల్లూర్అబశ్రీశ్రీలలో తమిళనాడు ప్రభుత్వమే జల్లికట్టు పోటీలను నిర్వహించనుంది. అయితే ఈ పోటీలలో గౌరవపూర్వకంగా భాగమయ్యే అవకాశాన్ని తమకూ కల్పించాలని ఒక సామాజిక సమూహం కోరుతోంది. జల్లికట్టు పోటీల కోసం వాదీ వసాల్ ప్రవేశద్వారం నుంచి మైదానంలోకి ఎద్దులను వదిలే అవకాశాన్ని తమకూ కల్పించాలని ట్రాన్స్‌జెండర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈసందర్భంగా జల్లికట్టు పోటీల్లో పాల్గొనే పులికులం (కెడ్డాయి మాడు), కంగుయం జాతుల ఎద్దులను పెంచుతూ, వాటికి తర్ఫీదు ఇస్తున్న ట్రాన్స్‌జెండర్ కీర్తనఅబశ్రీశ్రీను ఈటీవీ భారత్ పలకరించింది.మదురై జిల్లాకు చెందిన ట్రాన్స్‌జెండర్ కీర్తనఅబశ్రీశ్రీకు చిన్నప్పటి నుంచే మేకలు, ఆవులంటే చాలా ఇష్టం. తమిళనాడుకు చెందిన పులికులం (కెడ్డాయి మాడు), కంగుయం జాతుల ఎద్దులే జల్లికట్టు పోటీల్లో పాల్గొంటాయి. ప్రస్తుతం ఈ జాతులకు చెందిన 8 జల్లికట్టు ఎద్దులను కీర్తనఅబశ్రీశ్రీ పెంచుతున్నారు. వాటిని తన సొంత కొడుకుల్లా చాలా జాగ్రత్తగా చూసుకుంటానని ఆమె చెప్పారు. స్థానిక యువత తనను 'అమ్మా అమ్మా' అని పిలుస్తారని తెలిపారు. జల్లికట్టు పోటీల కోసం తన ఎద్దులకు శిక్షణ ఇవ్వడంలో స్థానిక యువత సహాయం చేస్తున్నారని కీర్తన పేర్కొన్నారు.



**మాకు ఈసారైనా ఛాన్స్ ఇవ్వాలి**

2021లో నాటి మదురై జిల్లా కలెక్టర్ వినయ్, వాదీ వసాల్ ప్రవేశద్వారం నుంచి మైదానంలోకి తమ ఎద్దులను వదిలే అవకాశాన్ని ట్రాన్స్‌జెండర్లకు కల్పించారని కీర్తన గుర్తు చేశారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్లుగా వచ్చిన వాళ్లు తమకు ఆ అవకాశాన్ని ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే తాము ప్రతి ఏడాది ఈ అవకాశం కోసం పోరాడాల్సి వస్తోందని కీర్తన తెలిపారు. ఈసారి ట్రాన్స్‌జెండర్లకు అవకాశం కల్పిస్తానని రాష్ట్ర మంత్రి మూర్తి హామీ ఇచ్చారన్నారు. గురువారం నుంచి మదురై జిల్లాలో జరిగే జల్లికట్టు పోటీల్లో తన ఎద్దులకు అవకాశం లభిస్తుందనే ఆశాభావంతో, నమ్మకంతో ఉన్నట్లు ఆమె చెప్పారు. ప్రభుత్వ అధికారులు జల్లికట్టు పోటీల లాంటి కార్యక్రమాలలో తమను కూడా భాగంగా చేయాలన్నారు. అలా జరిగితేనే సమాజంతో సామరస్యంగా జీవిస్తున్నామనే భావన తమకు కలుగుతుందని కీర్తన తెలిపారు. తాము మానసికంగా ఎదుర్కొంటున్న క్షోభకు పరిష్కారం దొరకాలంటే, జల్లికట్టు పోటీల మైదానంలోకి ఎద్దులను వదిలే అవకాశాన్ని కల్పించాలన్నారు.

**పాడి రైతులకు కీర్తన సలహాలు**

జల్లికట్టు పోటీలకు ప్రత్యేకమైన పులికులం (కెడ్డాయి మాడు), కంగుయం జాతి ఎద్దులను మదురై జిల్లాలోని దాదాపు 20 మంది పెంచుతున్నారు. వీరిలో ట్రాన్స్‌జెండర్ కీర్తనఅబశ్రీశ్రీ కూడా ఒకరు. తమిళనాడులోని వివిధ జిల్లాల పాడి రైతులు కీర్తనఅబశ్రీశ్రీ వద్దకు వచ్చి మరీ పులికులం (కెడ్డాయి మాడు), కంగుయం జాతి ఎద్దుల పెంపకంపై టిప్స్ తెలుసుకొని వెళుంటారు. వారికి ఎంతో ఆనందంగా ఎద్దుల పెంపకంపై ఆమె టిప్స్ చెబుతుంటారు. ఈవిధంగా తమిళనాడుకు ప్రత్యేకమైన ఎద్దుల జాతులను పరిరక్షించే అవకాశం తనకు దక్కినందుకు సంతోషంగా ఉందని కీర్తన తెలిపారు. పశుపోషణపై సలహాలు అడగడానికి వచ్చే ఎవరికైనా సహాయం చేయడానికి తాను సిద్ధంగానే ఉన్నానని ఆమె చెప్పారు.

**ఆ సినిమాతో వెలుగులోకి కీర్తన**

నాన్ కడవుల్ (ఐయామ్ గాడ్) టైటిల్‌తో 2009లో తమిళ భాషలో ఒక సినిమా విడుదలైంది. బాలా డైరెక్టర్‌గా, కేఎస్ శ్రీనివాసన్ నిర్మాతగా వ్యవహరించిన ఈ మూవీలో ట్రాన్స్‌జెండర్ కీర్తన పాత్ర కూడా ఉంది. ఈ సినిమాతో కీర్తన రాత్రికి రాత్రి ఫేమస్ అయ్యారు. నిస్సహాయ ట్రాన్స్‌జెండర్లను దత్తత తీసుకొని, వారిని తన సొంత పిల్లల్లాగా కీర్తన పెంచుతారనే అంశాన్ని ఈ సినిమాలో చక్కగా చూపించారు.

**ట్రాన్స్‌జెండర్ల భిక్షాటన చూస్తే బాధేస్తుంది**

"నేనొక ట్రాన్స్‌జెండర్‌ను. అందుకే ఇతర ట్రాన్స్‌జెండర్లు వీధుల్లో భిక్షాటన చేయడాన్ని చూస్తే చాలా బాధగా అనిపిస్తుంది. వాళ్ల కోసం ఏదైనా చేయాలని అనిపిస్తుంది. ఇలా చేయడం కేవలం నా డ్యూటీ మాత్రమే కాదు. సమాజం కూడా ట్రాన్స్‌జెండర్ల పట్ల ఇలాగే వ్యవహరించాలి. అందుకే నేను ఇప్పుడు ఇద్దరు ట్రాన్స్‌జెండర్లను ఉన్నత చదువులు చదివిస్తున్నాను. వారి చదువుల ఖర్చులన్నీ భరిస్తున్నాను. వారికి కెరీర్ గైడెన్స్ ఇస్తున్నాను. ఇవన్నీ చేస్తున్నందుకు గర్వంగా ఉంది" అని ట్రాన్స్‌జెండర్ కీర్తన పేర్కొన్నారు.

## ఉగాది నాటికి టిమ్స్ సేవలు

- మంత్రి దామోదర్ రాజనర్సింహ

**టీ మీడియా, జనవరి 13, హైదరాబాద్ బ్యూరో :**



రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తోమి సనత్‌నగర్‌లో నిర్మాణంలో ఉన్న టిమ్స్ హాస్పిటల్‌ను ఉగాది నాటికి ప్రారంభిస్తామని మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు. సనత్‌నగర్ హాస్పిటల్ ఏర్పాట్ల పనులను ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం మంత్రి మీడియాతో చిట్‌చాట్ నిర్వహించి పలు కీలక విషయాలను వెల్లడించారు!హాస్పిటల్ బిల్డింగ్ నిర్మాణ పనులు దాదాపుగా పూర్తయ్యాయని, కొన్ని ఎలక్ట్రికల్ పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు. ఆపరేషన్ థియేటర్లు, డయాగ్నస్టిక్స్ విభాగాలు, ఇతర అత్యాధునిక వైద్య పరికరాల ఏర్పాటు కూడా చివరి దశకు చేరుకున్నాయని చెప్పారు. ఇప్పటికే అత్యాధునిక సాంకేతికతతో కూడిన ఎంఆర్ఐ వంటి భారీ యంత్రాల ఫిట్టింగ్ పూర్తయిందని వెల్లడించారు.ఇంకా ఆయన మాట్లాడుతూ.. "మాది ప్రచార ఆర్భాటం కాదు.. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే మా లక్ష్యం" అని అన్నారు. అన్నిరకాలుగా పూర్తి స్థాయి సౌకర్యాలతో ఉగాది నాటికి పేషెంట్లకు ఇక్కడ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. వెయ్యి పడకల సామర్థ్యంతో ఈ హాస్పిటల్‌లో అన్ని విభాగాలకు సంబంధించిన వైద్య సేవలను అందించనున్నట్లు తెలిపారు. అన్ని రకాల అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించేలా అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు అందుబాటులోకి తీసుకు రానున్నట్లు చెప్పారు. ఆరోగ్యశాఖలో ఉద్యోగాల భర్తీపై కూడా మంత్రి కీలక ప్రకటన చేశారు. గత రెండేళ్లలోనే సుమారు 10 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, మరో 7 వేలకుపైగా పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. త్వరలో మరిన్ని నోటిఫికేషన్లు కూడా విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బందికి ఎలాంటి కొరత ఉండకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు.

## బెల్ట్ షాపుల మీద పోలీసుల ఆకస్మికంగా తనిఖీలు

- బెల్ట్ షాపుల నిర్వాహకుల మీద కేసులు నమోదు


**టీ మీడియా, జనవరి 13, రామకృష్ణాపూర్;**



క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పట్టణంలో మంగళవారం పలు కాలనీలలో గల బెల్టు షాపుల మీద పోలీసులు ఆకస్మికంగా తనిఖీలు చేయడం జరిగింది.పెద్ద ఎత్తున మద్యం పట్టుకున్నట్టు ఎస్సై తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై భూమేష్ మాట్లాడుతూ పట్టణంలో బెల్ట్ షాప్స్ నడుపుతున్న వారిని పట్టుకున్నామని వారందరి మీద కేసులు నమోదు చేసామని,వారందరి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ తనిఖీలో ఎస్సైతో పాటు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## టీ మీడియా 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

**టీ మీడియా, జనవరి 13, రామకృష్ణాపూర్:**



అంజనిపుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మంచిర్యాల జిల్లా మేనేజింగ్ డైరెక్టర్, ఎండి, పిల్లి రవి డిజిటల్ మీడియా రంగంలో రాణిస్తున్న టీ మీడియా 2026 సంవత్సరం నూతన క్యాలెండర్ను మంగళవారం పిల్లి రవి చేతుల మీదుగా క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ ఎండి మాట్లాడుతూ అంజనిపుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ,టీ మీడియా తరపున, మార్కెట్ మిత్రులకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ ఆవిష్కరణలో పాత్రికేయులు మోర రవీందర్,డాక్టర్ స్వామి పాల్గొన్నారు.



## ప్రజలకు, ప్రభుత్వానికి వారధి టీ మీడియా

**టీ మీడియా, జనవరి 13,చిన్నంబావి:**

చిన్నంబావి మండల టీ మీడియా దినపత్రిక ను ఆవిష్కరించిన బిజెపి రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య, మండల కేంద్రంలోని మంగళవారం రోజు దినపత్రిక క్యాలెండర్ ను మండల రిపోర్టర్ ఆధ్వర్యంలో కలిసి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజమైన వార్తలతో ప్రజల్లోకి వార్తలను తీసుకెళ్లాలని సూచించారు. రాజకీయాలకు తలవంచకుండా జర్నలిజంలో పనిచేసే వారికి సమాజంలో ప్రజలు విశ్వసిస్తారని, అన్నారు. అదేవిధంగా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టు, లు కీలకపాత్ర పోషించి ప్రజల సమస్యలను తీర్చే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ కార్యకర్తలు, డిఎన్ రాము, రిపోర్టర్ రమేష్ నాయుడు, చారకొండ బాబు, జయరాం, కె శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో సంక్రాంతి సంబరాలు

- బహుమతులు అందజేసిన మంత్రి సతీమణి

**టీమీడియా,జనవరి13,ఎండపల్లి:**



కొత్తపేట సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కొత్తపేటగ్రామ పంచాయతీ ఆవరణంలో గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డిఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా మహిళలు రంగురంగుల ముగ్గులతో పంచాయతీ ప్రాంగణాన్ని ఒకహరివిల్లులా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంతా కుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విజేతలకు ఆమె బహుమతులు ప్రధానంచేశారు. ప్రథమబహుమతి: నాయినిపద్మ9గ్రాములవెండి, ద్వితీయ బహుమతి:గంగదారి జయశ్రీ6గ్రాములవెండి, తృతీయ బహుమతి:కొత్త పెళ్లి సప్న, ఈ సందర్భంగా సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగవేళమన సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలనే ఉద్దేశంతో ఈ పోటీలు నిర్వహించినట్లుతెలిపారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్క్రాంతి, వార్డుమెంబర్లు, మాజీ సర్పంచులు, స్థానిక నాయకులు, అంగన్వాడీ టీచర్స్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్స్, గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## టీ మీడియా క్యాలెండర్ ఆవిష్కరించిన తాసిల్దార్

**టీ మీడియా, జనవరి 13,చిన్నంబావి:**

చిన్నంబావి మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో డిజిటల్ మీడియా రంగంలో రాణిస్తున్న టీ మీడియా 2026 క్యాలెండర్ ను తహసిల్దార్ శ్రీనివాసులు, ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఆధ్వర్యంలో చిన్నంబావి మండల టీ మీడియా రిపోర్టర్ రమేష్ నాయుడుతో క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పని చేసేది దినపత్రికలు, అనీ సమాజంలో మంచిని స్వీకరించి తో చెడును తొలగించడం కోసం జర్నలిస్టు కృషి చేయాలని, అధికారుల దృష్టికి తీసుకు వచ్చేది జర్నలిస్టులేనని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, ఆర్ ఐ రాములు, రెవెన్యూ సిబ్బంది, మండల పత్రిక విలేకరులు, దేగ శేఖర్, చారకొండ బాబు, శ్రీనివాసులు, పోతుగంటి విష్ణు, శివకృష్ణ, జయరాం, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో పండుగ శోభ

- సర్పంచ్ దాడి మౌనిక సంతోష్

**టీ మీడియా, జనవరి 13, పెద్దపల్లి :**



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామం రంగులమయంగా మారింది. గ్రామంలో సర్పంచ్ దాడి మౌనిక సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు అట్టహాసంగా సాగాయి. ఈ పోటీలకు ఊరి ఆడపడుచులు పెద్ద ఎత్తున హాజరై తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. తీరొక్క రంగులతో వేసిన ముగ్గులు గ్రామంలో పండుగ శోభను రెట్టింపు చేశాయి.పెద్దపల్లి మండల ఏపీఎం శాంతి శైలజ పోటీలను ఆసక్తిగా తిలకించారు. మహిళల సృజనాత్మకతను, వారు తీర్చిదిద్దిన ముగ్గులను చూసి ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో,సెక్రటరీ జాడి సంపత్,ఉప సర్పంచ్ పంబాల రాజు, వార్డు సభ్యులు అరికిల్ల లింగయ్య, దబ్బెట సాయిక్రిష్ణ, కుమారి సంటి మణిమేఘుల, ఎండీ. సంతన్ కారు, అరికిల్ల అమరేందర్, జడల పుష్పలత, మోలుగూరి సరిత, బత్తిని సతీష్, అరికిల్ల సాగర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపన

**టీ మీడియా, జనవరి 13, ఆత్మకూర్ :**

వనపర్తి జిల్లా అమరచింత పట్టణంలో 10 కోట్ల 80 లక్షల వ్యయం తో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణాలకు రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి శంఖుస్థాపన చేశారు.గత బీ ఆర్ ఎస్ పాలనలో ఒక్క డబుల్ బెడ్రూమ్ ఇల్లు కూడా రాలేదన్నారు.అమరచింత మండలం లో ఇప్పటికే 300 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, వాటికి దశల వారీగా బిల్లులు కూడా చెల్లించడం జరిగిందని తెలిపారు.అవి పూర్తైతే ఇంకా 300 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించే బాధ్యత నాదన్నారు. ప్రతీ పేదవాడికి 6 కిలోల సన్న బియ్యం, ఫ్రీ కరెంటు, మహిళలకు ఉచిత బస్సు లాంటి సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు.బీద,బడుగు బలహీన వర్గాల గురించి ఆలోచించే పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు.ఆత్మకూరు,అమరచింత మండల కేంద్రాల మధ్య మినీ ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను నిర్మించనున్నట్లు మంత్రి తెలియజేశారు.ఈ మండలం లో ప్రతీ గ్రామానికి బీటీ రోడ్డు వేయించే బాధ్యత తాను తీసుకుంటున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. 16కోట్ల 50 లక్షల తో ఇంటిగ్రేటెడ్ మండల ఆఫీస్ కాంప్లెక్స్ ను నిర్మించనున్నట్లు మంత్రి వాకిటి తెలియజేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. ఇప్పటికే అమరచింతలో ఇది ఎనిమిదవ సారి చెక్కులను పంపిణీ చేస్తున్నామని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమరచింత మండలం నాయకులు టిపిసిసి అధ్యక్షుడు కేశం నాగరాజు గౌడ్, అయుక్కన్ అరుణ్ మహేందర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీలకు 15 శాతం

(మొదటిపేజీ తరువాయి..)

మంది మహిళలు, 630 మంది ఇతర ఓటర్లున్నట్లు వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 32 జిల్లాల్లోని ఆరు కార్పొరేషన్లు, 366 డివిజన్లు, 117 మున్సిపాలిటీలు, 2,630 వార్డుల్లో ఓటర్ల జాబితా ఇటీవల సవరణ ప్రక్రియ పూర్తయింది. నేడు పోలింగ్ కేంద్రాల ముసాయిదా వివరాలు ప్రచురించనున్నారు. ఈ నెల 16వ తేదీన పోలింగ్ కేంద్రాల తుది జాబితాతో పాటు ఫొటోలతో కూడిన ఓటర్ల జాబితాను సైతం ప్రచురించనున్నారు. ఎన్నికల సన్నాహాల్లో భాగంగా జిల్లా, మండల, రాష్ట్ర స్థాయిలో అధికారులు అభ్యంతరాలు, సూచనలను స్వీకరించారు.

**త్వరలో షెడ్యూల్**

పురపాలక శాఖకు రిజర్వేషన్లపై బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక సమర్పించడంతో పాటు ఓటర్ల తుది జాబితా ప్రచురితం కావడంతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు మార్గం మరింత సులవు అయ్యింది. రాష్ట్ర ఎన్నికల సంఘం త్వరలో షెడ్యూల్ వెలువరించే అవకాశం ఉంది.

**ఎన్నికలకు సిద్ధమవుతున్న ఆశావహులు**

నగరపాలక సంస్థ, పురపాలక సంఘాల ఎన్నికలు పార్టీల గుర్తులతో జరుగుతాయి. దీంతో బీఆర్?ఎస్?, కాంగ్రెస్, బీజేపీల్లోని ఆశావహులు పోటీకి సన్నద్ధమవుతున్నారు. ఎక్కువ స్థానాలు కైవసం చేసుకుని బల్దియా పీఠం దక్కించుకోవాలని ప్రధాన పార్టీలు ఆశిస్తున్నాయి. గెలిచే అవకాశమున్న అభ్యర్థులను రంగంలోకి దింపాలని పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. ఎన్నికల సంఘం ఈ నెలలోనే నోటిఫికేషన్ విడుదల చేస్తుందని ప్రచారం జరుగుతుండటంతో ఆశావహులు పార్టీల అగ్రనేతలను ప్రసన్నం చేసుకోవాలని ఉవ్విళ్లూరుతున్నారు.

**సిద్ధమవుతున్న పట్టణాభివృద్ధి శాఖ**

రాష్ట్ర ఎన్నికల సంఘం జనవరి 1న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించింది. ఈ నెల 12న తుది జాబితా వెల్లడించింది. ఎన్నికల షెడ్యూల్? సంక్రాంతి పండగ, సెలవుల కారణంగా 20న విడుదల చేస్తారు. ఇందుకు అనుగుణంగా, మిగతా ప్రక్రియ సజావుగా సాగేలా పురపాలక పట్టణాభివృద్ధి శాఖ సిద్ధమవుతోంది. రాష్ట్రంలో 120 మున్సిపాలిటీలు, 9 కార్పొరేషన్లకు ఈ నెలతోనే పాలన గడువు ముగిసింది. అప్పటి నుంచి అవి ప్రత్యేక అధికారుల పాలనలో నడుస్తున్నాయి. వరంగల్? ఖమ్మం కార్పొరేషన్లు, మహబూబ్?నగర్?, నల్గొండ జిల్లాల్లోని 2 మున్సిపాలిటీల పాలక వర్గాలకు ఏప్రిల్? వరకు గడువు ఉండటంతో మినహాయింపు ఇవ్వవచ్చు అనేది సమాచారం. జీహెచ్?ఎంసీకి వచ్చే ఫిబ్రవరి, మిగిలిన వాటికి మే నెల వరకు గడువు ఉంది.



## రోడ్డు భద్రత అందరి బాధ్యత

- పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి

**టీ మీడియా, జనవరి 13, పెద్దపల్లి :**

రోడ్డు ప్రమాదాల వల్ల ప్రాణాలు ఎన్నో పోతున్నాయని వాటి వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వాటి నివారణే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దపల్లి రూరల్ ఎస్ ఐ మల్లేష్ ఆధ్వర్యంలో పెద్దబొంకూరు గ్రామంలో అరైవ్... అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి, ఎసిపి జి .కృష్ణ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ప్రమాదాల బారిన పడి నష్టపోయిన కుటుంబాల ఆర్థిక స్థితి, వారి బాధలను తెలుసుకున్నారు. అనంతరం డీసీపీ రామ్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవ్ చేసేపుడు సీట్ బెల్ట్ వినియోగించాలన్నారు. గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్, పెద్దపల్లి రూరల్ ఎస్ ఐ మల్లేష్, గ్రామాల సర్పంచ్ లు కాల్వల తిరుపతి, రిబ్కా – సంతోష్, వార్డు సభ్యులు , ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## వీధి దీపాల పునరుద్ధరణ

**టీ మీడియా, జనవరి 13,చిన్నంబావి:**



మండల పరిధిలో నీ పెద్ద మారూర్, గ్రామశీలో గత కొన్ని నెలలుగా వీధిలైట్లు వెలుగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కేతపాగ జయమ్మ, లక్ష్మయ్య, లు తక్షణమే స్పందించి పనిచేయని పాత వీధిలైట్లను తొలగించి. వాటి స్థానంలో కొత్త వీధిలైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. సర్పంచ్ స్వయంగా చొరవ తీసుకొని వీధిలైట్లు మరమ్మతులు. కొత్త లైట్లు ఏర్పాటు పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు గ్రామ ప్రజలకు భద్రత, సౌకర్యం కల్పించారు. అదేవిధంగా రాత్రి వేళల్లో పాములు తేలు ప్రమాదాలు తగ్గుతాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తూ అభివృద్ధి పనులను చేపడుతున్న సర్పంచ్ కేతపాగ జయమ్మ, లక్ష్మయ్య, లకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ నరేష్ యాదవ్, వార్డ్ నెంబర్ అన్నల్ ధాసి పురేందర్,కే లక్ష్మయ్య, గడ్డం నరహరి,కే శివ,కే సుధాకర్, గ్రామపంచాయతీ సిబ్బంది ఎల్లయ్య, శ్రీనివాసులు, చిన్న బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారులకు దుస్తులు పంపిణీ

- సర్పంచ్ కందుల బాలచందర్ చేతుల మీదుగా అందజేత

**టీ మీడియా, జనవరి 13, ముదిగొండ**

ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామంలోని అంగన్వాడీ స్కూల్లో చిన్నపిల్లలకు దుస్తులను గ్రామ సర్పంచ్ బాలచందర్ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..విద్యార్థి, విద్యార్థినులకు దుస్తులు అందజేయడమే, కాకుండా పాఠశాలకు కావాల్సిన సౌకర్యాల కల్పనలో తమ సహాయ, సహకారాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అరుణ, గంట ఉమారాణి, కొత్తపల్లి త్రివేణి, గంట సావిత్రి, పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

## నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాలు

(మొదటిపేజీ తరువాయి..)

ప్రారంభోత్సవాలు చేపట్టారు. రహదారులు, ఇండోర్ స్టేడియం, నైపుణ్య శిక్షణ కేంద్రం, పీహెచ్?సీ, ఎస్వీయూలో వసతి గృహ సముదాయాలు, ఆస్పత్రుల్లో అదనపు వార్డులు, సౌకర్యాల గదులు, ఆలయాల మరమ్మతులు వంటివి ఈ జాబితాలో ఉన్నాయి. కల్యాణి డ్యాంతో పాటు మరో 4 చెరువులకు నీవా బ్రాంచి నుంచి నీటిని తరలించే ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. సీఎం ఇచ్చిన మాట ప్రకారం స్వగ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని గ్రామస్థులు తెలిపారు.సీఎం చంద్రబాబు నాయుడు స్వగ్రామం నారావారిపల్లె చంద్రగిరి మండలంలోని ఉన్న కందులవారిపల్లె పంచాయతీతో పాటు ఎ.రంగంపేట, చిన్న రామాపురం పంచాయతీల సమగ్ర అభివృద్ధి కోసం చర్యలు చేపట్టారు. గత సంవత్సరం జులై నాటికి అన్ని గృహాలకు సౌర విద్యుత్తు కనెక్షన్లు ఏర్పాటు చేశారు. ఇప్పుడు ఈ 3 పంచాయతీల్లోని మొత్తం 2,161 గృహాల్లోనూ కుళాయి, గ్యాస్ కనెక్షన్లు కూడా ఉన్నాయి. గత సంవత్సరం సంక్రాంతి పండగ సందర్భంగా సీఎం చంద్రబాబు కుటుంబ సమేతంగా సొంతూరికి వచ్చినప్పుడు 'స్వర్ణ నారావారిపల్లె' ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. కలెక్టర్ వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో అధికార యంత్రాంగం ప్రణాళిక సైతం రూపొందించింది. దానిని దశల వారీగా అమలు చేస్తోంది.